ప్రజాశక్తి

శుక్రవారం 31 మార్చి 2023 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా

టెన్త్ పరీక్షలపై కసరత్తు

- ఏర్పాట్లలో యంత్రాంగం తలమునకలు
- మాస్ కాపీయింగ్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు నిషేధం
- కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 297 కేంద్రాలు
- మొత్తం 52,570 మంది విద్యార్థులు
- జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో పేపర్ లీకులు.. మాస్ కాపీయింగ్ వంటివి జరిగిన నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరంలో అటువంటి ఘటనలు పునరావతం కాకుండా అధికార యంత్రాంగం జాగ్రత్తలు తీసుకుంటోంది. దీనిలో భాగంగానే ఈ ఏడాది పరీక్షా కేంద్రాల ప్రాంగణంలోకి సైతం సెల్‌ఫోన్లను నిషేధించారు. చీఫ్ సూపరింటెండెంట్ నుంచి వాటర్ బాయ్ వరకు సెల్‌ఫోన్లు లేకుండానే పరీక్షా కేంద్రాల్లోకి అడుగు పెట్టాల్సి ఉంది. గత ఏడాది మాస్ కాపీయింగ్ జరిగిన కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు సెంటర్‌తోపాటు మరో నాలుగు కేంద్రాల్లో పూర్తి స్థాయిలో సిసి కెమేరాల పర్యవేక్షణలో ఈ ఏడాది పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు.

కష్ణాజిల్లాలోని పామర్రు, నందివాడ, గుడివాడ, ఏలూరు జిల్లాలోని మండవల్లి మండలాల్లోని పలువురు ఉపాధ్యాయులకు వాట్సప్ ద్వారా చేరిన జవాబు కాపీలు విద్యార్థులకు అందించినట్లు ఆరోపణలు వచ్చాయి. గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు జడ్పీ పాఠశాలలో పరీక్ష రాస్తున్న పామర్రు మండలం పసుమర్రు విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులే స్వయంగా జవాబులు సిద్ధంచేసి, విద్యార్థులకు అందించారనే ఆరోపణలు కూడా వచ్చాయి. దీనిపై విచారించి ఏడుగురు ఉపాధ్యాయులను అధికారులు సస్పెండ్ చేశారు. మాస్ కాపీయింగ్ ఆరోపణలతో ప్రభుత్వ ప్రతిష్టకు భంగం ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే అటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా అధికార యంత్రాంగం జాగ్రత్తలు తీసుకుంది. చీఫ్ సూపరింటెండెంట్ నుంచి వాటర్ బాయ్ వరకు తమ సెల్‌ఫోన్లను పరీక్షా కేంద్రం ప్రాంగణం వెలుపల వదిలి రావాల్సి ఉంటుంది. అత్యవసరమైతే అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఫోన్ వినియోగించుకోవచ్చు.

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 297 కేంద్రాలు

కృష్ణాజిల్లా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 297 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. కష్ణాజిల్లాలో 143 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, మొత్తం 19,935 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో బాలురు 10,404 మంది, బాలికలు 9,531 మంది (మిగతా 6లో)

జంబ్లింగ్ విధానంలో పరీక్షలు

ఎం.డేవిడ్ రాజు, అసిస్టెంట్ కమిషనర్, ప్రభుత్వ పరీక్షల విభాగం, కృష్ణాజిల్లా

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పదో తరగతి పరీక్షలను సమర్థవంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులకు జంబ్లింగ్ విధానంలో సీటింగ్ ఏర్పాటు చేస్తున్నాం. ఉపాధ్యాయులను కూడా జంబ్లింగ్ పద్ధతిలో ఆయా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లుగా నియమిస్తాం. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైతే 24 గంటలు పని చేసే విధంగా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయనున్నాం. సమస్య ఏర్పడితే కృష్ణాజిల్లాకు సంబంధించి 9966753716, 9848530928 సెల్ నంబర్లలో సంప్రదించవచ్చు.

ఆరోగ్యశ్రీ సేవల శిక్షణ మాన్యువల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : డాక్టర్ వైస్సార్ ఆరోగ్యశ్రీ ట్రైనింగ్ శిక్షణ మాన్యువల్ బుక్‌లెట్స్‌ను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు గురువారం ఆవిష్కరించారు. జిల్లాలోని ఆరోగ్య మిత్రలకు సచివాలయం ఏఎన్ఎంలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్న సేవల వివరాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు డాక్టర్ వైస్సార్ ఆరోగ్యశ్రీ ట్రైనింగ్ శిక్షణ మాన్యువల్ బుక్‌లెట్స్‌ను విజయవాడ కలెక్టరేట్లో ఆయన ఆవిష్కరించారు. డాక్టర్ వైస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఈ శిక్షణ మాన్యువల్ బుక్‌లెట్స్‌ను రూపొందించింది. ఎన్టీఆర్ జిల్లాలో 607 మంది సచివాలయం ఏఎన్ఎంలకు, 147 మంది నెట్వర్క్ హాస్పిటల్ ఆరోగ్య మిత్రలకు టీం లీడర్ల ద్వారా అందజేస్తామని కలెక్టర్ వివరించారు. ఎఎన్ఎం, ఆరోగ్య మిత్రల విధులు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలు సమగ్రంగా ఇందులో పొందుపర్చినట్లు పేర్కొన్నారు. ఈ బుక్ లెట్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జె.సుమన్, టీం లీడర్ పి.శివరాం ప్రసాద్, చలపాక శ్యాం బాబు, ఆఫీస్ అసోసియేట్ రవి కుమార్ పాల్గొన్నారు.




ఆరోగ్యశ్రీ సేవల శిక్షణ మాన్యువల్ ఆవిష్కరణ

కేంద్ర ప్రభుత్వ భారాలపై 1, 2 తేదీల్లో నిరసనలు

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్ర ప్రభుత్వం వచ్చే నెల నుండి ప్రజలపై భారాలు మోపడాన్ని నిరసిస్తూ ఏప్రిల్ 1, 2 తేదీల్లో ఎక్కడికక్కడ నివాస ప్రాంతాల్లో నిరసనలు తెలపాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం జరిగిన పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఈ మేరకు నిరసనలు వ్యక్తం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అత్యవసర మందులపై కూడా 12 శాతం వరకు పన్నులు విధించిందని, దీనితోపాటు ఏప్రిల్ 1వ తేదీ నుండి జరిపే బ్యాంకు డిజిటల్ లావాదేవీలపై ఛార్జీలు వసూలు చేయాలని, సిమెంటు, ఇఎంఐ చెల్లింపులు, టోల్‌గేట్ ఛార్జీలపై అదనపు పన్ను వసూలు చేయాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించిందని డి.వి.కృష్ణ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని నగర, పట్టణ, మండలాల్లో నిరసనలు చేపట్టాలని, వీటిలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెడుతున్న

యువకుడి అరెస్టు

ప్రజాశక్తి - గన్నవరం

సోషల్ మీడియాలో ప్రముఖ వ్యక్తులపై విద్వేషపూరిత పోస్టులు పెడుతూ...వివిధ రాజకీయ, సామాజిక పక్షాల మధ్య విద్వేషాలను పురికొల్పేవిధంగా ప్రవర్తిస్తున్న సైబర్ నేరగాడిని అరెస్టు చేసినట్లు గన్నవరం సిఐ కనకారావు గురువారం తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు చెప్పారు. కృష్ణాజిల్లా గన్నవరం రాయనగర్‌కు చెందిన పొందూరు అంజన్ అనే వ్యక్తి ఫేస్‌బుక్, ట్విట్టర్ ఖాతాల్లో "అంజన్ యువగళం" అకౌంట్ ద్వారా ప్రముఖ వ్యక్తులపై విద్వేషపూరిత పోస్టులు పెట్టడం, ప్రజాప్రతినిధులపై ద్వేషం, అసత్యాలతో కూడిన సందేశాలను పోస్ట్‌చేయడం ద్వారా సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. 34 ఏళ్ల అంజన్ అమెరికాలోని టార్గెట్ కార్పొరేషన్ కంపెనీలో మూడేళ్ల ఉద్యోగం చేసి 2015లో భారతదేశానికి తిరిగి వచ్చాడని, అప్పటి నుండి జులాయిగా తిరుగుతూ సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టుల ద్వారా అందరి దష్టిని ఆకర్షించాలని ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. అతని వద్ద నుండి మొబైల్ ఫోన్, ట్యాబ్ తదితరాలను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు చెప్పారు. చెడు వ్యసనాలకు బానిసై స్నేహితులను డబ్బు కోసం హింసించటమేగాక ప్రముఖ వ్యక్తులకు పరువునష్టం కలిగిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. ఈ నేపథ్యంలో అంజన్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. డిఎస్‌పి విజయపాల్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అతనిపై సైబర్ బుల్లి షీట్ చేసి నిరంతరం నిఘా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కేసును సైబర్ నిపుణులు విచారిస్తున్నట్లు చెప్పారు. నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి రిమాండ్ విధించారని తెలిపారు.

అక్రమంగా కేసు పెట్టారు... నిందితుడి తల్లిదండ్రులు

తమ కుమారుడిపై పోలీసులు అక్రమంగా కేసు పెట్టి అరెస్టు చేశారని, ఇబ్బందులకు గురిచేస్తున్నారని నిందితుడి తల్లిదండ్రులు సాంబశివరావు, రత్నకుమారి తెలిపారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. అంజన్‌పై పోలీసులు కేసు పెట్టి అరెస్టు చేయడాన్ని టిడిపి అధినేత చంద్రబాబు, గన్నవరం మండలానికి చెందిన పలువురు ప్రజా సంఘాల నాయకులు తప్పుబట్టారు.



సుందరయ్య, ఎంబి పేరుతో చలివేంద్రం

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : శ్రీరామనవమి సందర్భంగా విజయవాడ సెంట్రల్ 58 డివిజన్‌లో సిపిఎం కార్యాలయం వద్ద పుచ్చలపల్లి సుందరయ్య మాకినేని బసవ పున్నయ్య పేరుతో చలివేంద్రాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు ప్రారంభించారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ విజయవాడ నగరంలో కృష్ణా నది పక్కనే ఉన్నా ప్రభుత్వం ప్రజల దాహాన్ని తీర్చడానికి చలివేంద్రాలు ప్రారంభించాల్సిందిపోయి మంచినీటితో వ్యాపారం చేసి కోట్ల రూపాయలు ఆర్జించాలనే ఆలోచనతో నీటి మీటర్లు పెట్టడం, ప్రతి సంవత్సరం మంచినీటిపై పన్ను పది శాతం పెంచుకుంటూ పోవడం సమంజసమా అని ప్రశ్నిం చారు. మరో ప్రక్క ఇంటి పన్నులు విపరీతంగా పెంచారనీ, చెత్త పన్ను బలవంతంగా వసూళ్లు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల అవసరాలు తీరుస్తామని గద్దెనెక్కిన ప్రభుత్వాలు గద్దెకెక్కినాక ప్రజల సమస్యలను గాలికి వదిలేయటం పరిపాటిగా మారిందన్నారు. ఎండల తీవ్రతను దష్టిలో ఉంచుకొని నగరపాలక సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం



చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని బాబురావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నగర కార్యదర్శి సభ్యులు, కె దుర్గారావు, నగర కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీనివాస్, పి కష్ణమూర్తి, డివైఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు యు శివలింగేశ్వరరావు, ఎస్ కే నిజాముద్దీన్స్థానిక పెద్దలు సిహెచ్ నాగార్జున, ఎస్‌కే బాజీ తదితరులు పాల్గొన్నారు.

భార్యను నరికి చంపిన భర్త



ప్రజాశక్తి ఎ.కొండూరు : పండగపూట ఎ.కొండూరు మండలంలోని గోపాలపురం గ్రామంలో విషాద ఛాయలు అలు ముకున్నాయి. భార్యపై అనుమానంతో భర్త గొడ్డలితో నరికి చంపిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన మూడు కోటేశ్వరరావు, అదే గ్రామానికి చెందిన మూడు లక్ష్మీ కళ్యాణి (40)తో కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కొన్ని సంవత్సరాల వరకు వీరి కాపురం సజావుగానే సాగింది. వీరికి ముగ్గురు సంతానం. వీరు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈనేపథ్యంలో గత కొన్ని నెలలుగా కోటేశ్వరావు భార్యపై అనుమానంతో దురాలవాట్లకు అలవాటు పడి ప్రతిరోజు గొడవలు పడుతున్నాడు. ఇటీవల కోటేశ్వరరావు మానసిక స్థితి సరిగా లేకపోవడంతో భార్య లక్ష్మిని ఇష్టానుసారంగా కొడుతూ ఇంటినుండి వెళ్లిపోయి అర్ధరాత్రి సమయంలో ఇంటికి వస్తుండేవాడు. బుధవారం అర్ధరాత్రి పూటుగా మద్యం సేవించి వచ్చి నిద్రపోతున్న భార్య లక్ష్మిని గొడ్డలితో మెడ, చెవి, గడ్డం దగ్గర విచక్షణారహితంగా నరకడంతో లక్ష్మి అక్కడికక్కడే మృతిచెందింది. తల్లి ద్వాళీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు, శవాన్ని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు, భర్త కోటేశ్వరావు పరారీ లో ఉన్నట్లు ఎస్ఐ ఆర్ అంకారావు తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి మైలవరం

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం సోమేశ్వరరావు అన్నారు.గత నెల 20వ తేదీన ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి పబ్లిక్ మోడల్ పరీక్షను విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ పరీక్షలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మండల స్థాయిలో బహుమతులు గురువారం జి కొండూరు పాఠశాలలో బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలలో విద్యార్థులు ముందుకు వెళ్లాలంటే ఒక లక్ష్యం పెట్టుకొని చదవాలన్నారు. విద్యా రంగంలో వస్తున్న మార్పులను అవగాహన చేసుకుని పైనించాలన్నారు. ఈ కార్యక్రమంలో



జి కొండూరు మండల కార్యదర్శి సంగీత. సురేష్,ఆక్స్ఫర్డ్,శ్రీ శ్రీ, వివేకానంద, పాఠశాలల ప్రిన్సిపల్స్, కరస్పాండెంట్లు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.



రాజబోయినకు సన్మానం

ప్రజాశక్తి- తిరువూరు : ఇటీవల శ్రీకష్ణ కథా సుధ అనే పుస్త కాన్ని రచించడంతో పాటు, తెలుగు భాషాభివద్ధికి విశేష కషి చేస్తున్న ప్రముఖ కవి, విశ్రాంత ప్రధానోపాధ్యా యులు రాజబో యిన వెంకటేశ్వర్లును గురువారం ఆంగ్ల భాష ఉపాధ్యాయ కన్వీనర్ ఎం. రాంప్రదీప్ ఘనంగా సన్మానించారు. ఆయన మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్షించారు.



ఆయిల్ షాపును సందర్శించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని వాసవి మార్కెట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కష్ణవేణి ఆయిల్ మిల్ వారి స్టోర్ దేవి శ్రీ ఆయిల్ మర్చెంట్ పాపును గురువారం నందిగామ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు సందర్శించారు. ఆయిల్ మిల్ అధినేత దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



కంచికచర్లలో..



విజయవాడలో సిపి కుటుంబం పూజలు

ప్రజాశక్తి-కంచికచర్ల : శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా గురువారం శీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మండలం లో పలుచోట్ల చలువ పందిళ్ళు వేసి, పలువురు దంపతులు పీటలపై కూర్చొని శీతారాముల విగ్రహాలకు కళ్యాణం చేశారు. స్థానిక రామాలయం పెద్ద ఎత్తున పందిరి వేసి కోదండరామ దేవాలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో, దేవాలయ ధర్మకర్తలు పీటలపై కూర్చొని శీతారాముల కళ్యాణం ఘనంగా చేశారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కాలవ నాగేశ్వరరావు, సూదుల సోమశేఖర్,మురహరి, అప్పారావు, నంబూరి పెదబాబు, దమ్మాలపాటి రాజ, కపలవాయి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు..స్తానిక భావనా థియేటర్ సెంటర్ లో శీతారాముల కళ్యాణం నిర్వహించారు. పట్టణ వైసిపి అద్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, రోజా రమణి దంపతుల ఆధ్వర్యంలో 2 వేల మందికి అన్నదానం చేశారు. స్థానిక ఎస్సై సుబ్రహ్మణ్యం కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఎస్ఐ పివియస్ సుబ్రహ్మణ్యం అన్నదానం ప్రారంభించారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో ట్రాక్టర్ యాజమానుల ఆధ్వర్యంలో శీతారాముల కళ్యాణం నిర్వహించారు, పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. స్థానిక వసంత కాలని కోదండరామ కమిటీ ఆధ్వర్యంలో శీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా పానకం, వడపప్పు పంపిణీ చేశారు. పెట్రోల్ బంక్ సెంటర్, ఇందిరా కాలనీ, తదితర చోట్ల శీతారాముల కళ్యాణం నిర్వహించారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం లో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అన్నదానం చేశారు. మండలంలోని నక్కలంపేట లో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు దంపతులు పాల్గని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కీసర, గొట్టుముక్కల, గండేపల్లి, మోగులూరు, మున్నలూరు, కునికినపాడు, గని ఆత్కూరు, కొత్తపేట, పరిటాల గ్రామాల్లో శీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించి, అన్నదానం చేశారు. **ప్రజాశక్తి-విజయవాడ :** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని విజయవాడ బందర్‌రోడ్‌లోని పోలీస్ క్వార్టర్స్‌లో ఉన్న రామాలయంలో గురువారం పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలకగా, వారు సాంప్రదాయ పద్ధతిలో స్వామి వార్లకు పట్టువస్త్రాలను సమర్పించి, అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహమూర్తులకు వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. డిసిపి విశాల్ గున్ని, ట్రాఫిక్ డిసిపి కె.శ్రీనివాసరావు, డిసిపి ఎ.బి.టి.ఎస్. ఉదయరాణి, అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని పలు చోట్ల శ్రీరామనవమి కళ్యాణ వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జనసేన నగర అధ్యక్షులు, అధిరార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పాల్గొని పూజాదికాలు నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా వన్‌టౌన్ కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామ స్వామివారి దేవస్థానంలో శ్రీ సీతారామస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది. భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల తరహాలో ఈ ఆలయంలో కూడా సీతారామ కళ్యాణాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రీరామచంద్రమూర్తి సీతాదేవి కల్యాణోత్సవంలో రాంపిళ్ళ మహేశ్వరరావు భాగ్యలక్ష్మి దంపతులచే కల్యాణోత్సవం జరిగింది. శ్రీ సీతారాముల కళ్యాణం పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు శాస్త్రోక్తంగా తలపై పెట్టుకుని తీసుకురాగా వారి వెంట జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పాల్గొని వారికి సహకరించారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గగుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, విజయవాడ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణంనకు విచ్చేసిన వేలాదిమంది భక్తులకు పానకం, వడపప్పు తదితర ప్రసాదాలను , ఆచార పరంగా విసనకర్రలను కమిటీ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (పిసి), గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాస రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం :** శ్రీరామ నవమి వేడుకలను గురువారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు.పలు రామాలయాలలో సీతారాముల చిత్రపటాలకు కళ్యాణం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.కొన్నిచోట్ల ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. **ప్రజాశక్తి వత్సవాయి :** ఘనంగా శ్రీరామనవమి వేడుకలు, మండలంలోని కన్నెవేడు, వత్సవాయి, పోలంపల్లి, మక్కపేట, తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులతో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించి చేపట్టారు. రాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పురుషులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రధాన కార్యక్రమాలు చేపట్టారు, చైర్మన్లు ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట, గండ్రాయి, మల్కాపురం, అనుమంచిపల్లి, తక్కెళ్లపాడు, చిల్లకల్లు, గౌరవరం, బుధవాడ, తదితర గ్రామాలలో మరియు బసుపాడు శ్రీ గురుధామ్ ధర్మక్షేత్రంలో శ్రీ సీతా రాములు వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీ గురుదామ్ లో ప్రత్యేక పూజ కార్యక్రమాలను జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ నిర్వహించారు. అలాగే మండలంలోని చిల్లకల్లు గ్రామంలో పెద్ద రామాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీరామ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీరామ్ రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే మండలంలోని వేదాద్రి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా పాత బొడ్రాయి దగ్గర శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, అన్నదానం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గుడారు పేరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్లాదుర్గా వైకుంఠరావు, గ్రామ వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు జవ్వాజి రామారావు, గుడారు పుల్లయ్య, మండల బీసీ సెల్ ప్రధాని కార్యదర్శి యార్రగోల్ల కోటేశ్వరరావు, గ్రామ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు ఆనంగి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.అలాగే పట్టణంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు శ్రీ ఆకుల బాజీ, కౌన్సిలర్ వట్టెం మనోహర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ :** నందిగామలో శ్రీరామ నవిమి వేడుకలు గురువారం నిర్వహించారు. రామాలయంలో సీతారామ కళ్యాణంలో నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కుంచం విజయలక్ష్మీ, కార్యనిర్వహాణాధికారి వాసిరెడ్డి భూపాల్ పాల్గొన్నారు.శ్రీరామ నగర్ లో మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య శ్రీరామ నవిమి వేడుకలలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద కుటుంబాలకు సాయం అందజేత



సహాయం అందిస్తున్న ఎంపీపీ అనగాని రవి

ప్రజాశక్తి-గన్నవరం : నిరుపేదలు ఎవరైన కష్టంలో ఉన్నట్లు తెలిస్తే చాలు వెంటనే ఆ కష్టం తీర్చిందుకు ఎమ్మెల్యే వంశీ కషి చేస్తారని ఎంపీపీ అనగాని రవి పేర్కొన్నారు. గన్నవరం మండలం బిబి గూడెం గ్రామంలో టిప్పర్ లారీ ఢీ కొని మృతి చెందిన వ్యవసాయ కూలీ కాంద్రు ఆదాం కుటుంబానికి వంశీ చొరవతో నాలుగు లక్షల రూపాయలు పరిహారం, ప్రమాదంలో గాయపడిన ఎనిమిది కుటుంబాలకు ఎమ్మెల్యే సొంత నిధులు లక్ష రూపాయలు గురువారం పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. ఆదాం మరణంతో ఆ కుటుంబం పెద్దదిక్కు కోల్పోయిందన్న విషయం తెలుసుకుని ఆ కుటుంబానికి పరిహారం ఇప్పించడం ద్వారా ఎమ్మెల్యే అసరగా నిలిచినట్లు తెలిపారు. బిబి గూడెం మాజీ సర్పంచ్ బోయపాటి బసవపూర్ణయ్య మాట్లాడుతూ లారీ ఓనర్ తో వంశీ మాట్లాడి ఆదాం కుటుంబానికి 4 లక్షల రూపాయలు పరిహారం ఇప్పించటం గొప్ప విషయం అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో ఎనిమిది మందికి లక్ష రూపాయలు సొంత నిధులు నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే గ్రామ పెద్దల చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు ఇచ్చారన్నారు. ఎంపిటీసీ సభ్యులు మొరం నాగరాణి, గన్నవరం ఎంపీపీ అనగాని రవి, జెడ్పిటిసి ఎలిజబెత్ రాణి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, పార్టీ మండల అధ్యక్షులు పడమట సురేష్, మండల కన్వీనర్ నీలం బాలు, పార్టీ నాయకులు కైలే శివకుమార్, తిరివీధి రంగారావు, మోదుగుమూడి వెంకటేశ్వరరావు, త్రిపురనేని బాబి, రామిశెట్టి వెంకటేశ్వరరావు, నాగన బోయిన గిరీష్ రాజు, మేచినేని వెంకట శివ సత్యనారాయణ, మోహనరావు, శేషయ్య పాల్గొన్నారు.



పరీక్షల కిట్‌లు అందజేసిన తిరివిధి రాంబాబు

'పది' విద్యార్థులకు పరీక్ష కిట్ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రైవేటు ఉద్యోగి తిరివిధి రాంబాబు ఆర్థిక సహాయంతో గన్నవరం దళితవాడకు చెందిన విద్యార్థులకు ఎక్సమ్ కిట్ (ప్యాడ్, బ్లాక్ పెన్స్ బ్లూ పెన్స్ పెన్సిల్, లాంగ్ స్కేల్, కిట్) అందించారు. ముఖ్య అతిథిగా వైసీపీ జిల్లా ఎస్సి సెల్ నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, గన్నవరం ఎమ్‌ఈఎఫ్ అధ్యక్షుడు బొకినాల కోటేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వల్లూరి చక్రవర్తి, ఎమ్‌ఈయఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దోమ తెరల పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : సమాచారహక్కు చట్టం ప్రచార సమితి అమరావతి హెల్పింగ్ హ్యాండ్స్ వారు వద్ధులు, అనాథలు, వికలాంగులు, ఎలాంటి ఆసరా లేకుండా రోడ్లపై నిద్రిస్తున్న వారికి దోమతెరలు పంపిణీ చేశ్శారు. ఈ కార్యక్రమంలో ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోటా సురేష్, రాష్ట్ర కార్యదర్శి షేక్ కరీం భాష, మండల కమిటీ కన్వీనర్ కాలి కిరణ్ బాబు, సభ్యులు నూకల శ్రీకాంత్, షేక్ నాజర్ వలి పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' వాల్‌పోస్టర్లు విడుదల



పెదపారుపూడిలో...



బంటుమిల్లిలో...

ప్రజాశక్తి-చల్లపల్లి : ఏప్రిల్ 5వ తేదీ ఢిల్లీలో జరిగే ధర్నా కార్యక్రమాలు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు పిలుపునిచ్చారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో గురువారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రభుత్వ సంపదను కార్పొరేట్ సంస్థకు దోచిపెడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బండారు కోటేశ్వరరావు , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేడపల్లి వెంకటేశ్వరరావు, కౌలు సంఘం నాయకులు అవనిగడ్డ సాంబశివరావు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని ముల్లపర్రు గ్రామంలో కష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు వాల్ పోస్టర్లు విడుదల చేశారు. కనీస వేతనం నెలకి 26000 వేలు ఇవ్వాలని, ఉకౌలు రైతులను గుర్తించి కార్డులుమంజూరు చేసి రుణాలివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ గోష్, గౌరిశెట్టి వెంకన్న, గౌరిశెట్టి ప్రసాద్, గౌరిశెట్టి శ్యాము, పాపన్న నాంచారయ్య, దూతల మురళి, గౌరిశెట్టి రంగనాథ్, సుంకర వెంకన్న, చిగురిశెట్టి నాగార్జున, సత్యనారాయణ, మారియ్య తదితర రైతులు పాల్గొన్నారు **ప్రజాశక్తి-పెదపారుపూడి :** ఏప్రిల్ 5న ఢిల్లీ పార్లమెంట్ ముందు జరిగే కార్మిక కర్షక ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని పామర్రు డివిజన్ సిఐటియు కార్యదర్శి ఓ గంగాధరప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా గోడపత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి విల్సన్, వేము పెదబాబు, కే నాగభూషణం, శ్రీను, దుర్గారావు, ఆంజనేయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ :** ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నందిగామ శివారు అనాసారంలో గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కే గోపాల్, సిపిఎం నాయకులు రవి శేఖర్, కరి వెంకటేశ్వరరావు, ఎం. ఉశీనివాసరావు, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు గోపి నాయక్ పాల్గొన్నారు.



చల్లపల్లిలో...



నందిగామలో...

గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్ ఎన్నిక



ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం వాకర్స్ అసోసియేషన్ నూతన ప్రధాన కార్యదర్శిగా వీసం ప్రసాదరావు ఎన్నికయ్యారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మడుపల్లి బాలకృష్ణ మూర్తి అధ్యక్షతన జరిగిన అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో కార్యదర్శి ఎన్నుకున్నారు. కార్యవర్గంలో కొన్ని అనివార్య మార్పులను ఏకగ్రీవం గా ఆమోదించింది. ప్రధాన కార్యదర్శి ఎన్నికతో పాటు గౌరవాధ్యక్షులుగా బెజవాడ ప్రసన్నాంజనేయులను, వాకింగ్ ట్రాక్ కన్వీనర్ గా షేక్ మున్వర్ అహ్మద్, జాయింట్ సెక్రటరీగా టంకాల జగన్‌ను కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్ను కున్నది. ఈ సందర్భంగా వాకర్స్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీలు ముక్కామల సుబ్బారావు, కే. ఎన్. బాబురావు, ఫౌండర్ కార్యదర్శి టి ఎస్ ఆర్కే ప్రసాద్, ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టిఫిన్ బండి అందజేత

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : సివిఆర్, లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం ద్వారా ఒక నిరుపేదకు జీవనో పాధిని కలిగించినట్లు జిల్లా లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ మిరియాల వెంకటేశ్వర రావు తెలిపారు. ఏనికెపాడు, విజ్ఞాన్ విహార్ స్కూల్ రోడ్డు లోని నిరుపేద మురుగన్‌కు నాలుగు చక్రాల టిఫిన్ బండిని అందజేశారు. కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ ఏ.శరాబంది రావు అధ్యక్షత వహించారు.జిల్లా లయన్స్ క్లబ్ పి.ఆర్. వో. కొల్లూరి మాట్లాడుతూ జిల్లాలో సివిఆర్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలలో ముందంజలో ఉందని అన్నారు. పాస్ట్ రీజియన్ ఛైర్మన్ వై.శ్రీనివాస రావు, జిల్లా కేబినెట్ సెక్రెటరీ లు షేక్ అబ్దుల్ రషీద్,ఎమ్.ఎస్.ఇమామ్ బాషా, మాజీ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కే.సూర్య చంద్ర రావు,క్లబ్ సెక్రెటరీ జి.వెంకటేష్, ట్రెజరర్ ఎన్.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఓపెన్ జిమ్ ను ప్రారంభిస్తున్న నందిగామ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణ శివారు అనాసాగరంలో సాధారణ నిధులు రూ.5 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు నందిగామ శాసన సభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు శంకుస్థాపన చేశారు. ఆధునిక నగరాలకు ధీటుగా నందిగామ పట్టణాన్ని అభివద్ధి చేస్తున్నామని ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు. పట్టణంలో అన్ని రకాల మౌలిక వసతుల ఏర్పాటుతో పాటు-పట్టణీకరణ హంగులతో నందిగామను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.విద్యార్థులు -యువకులు అందరూ వినియోగించుకునేలా ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు శరీరానికి కావలసిన వ్యాయామాలు చేసుకోవడానికి జిమ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అనాసాగరంలోని వైయస్ఆర్ అర్బన్ హెల్త్ క్లినిక్ ను పరిశీలించారు. వైయస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్ ను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనాసాగరంలోని 3 వార్డుల పరిధిలో అభివద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ లు మాడుగుల నాగరత్నమ్మ, ఓర్సు లక్ష్మి, పట్టణ అధ్యక్షులు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు పాకాలపాటి కిరణ్, మందా మరియమ్మ, యాకుబ్ అలీ, తానురి రాము, మారం అమరయ్య, కో ఆప్షన్ జాఫర్, నాయకులు పాములపాటి రమేష్, కర్రీ రవీంద్ర, చాపల మల్లికార్జునరావు, మెల్లంపూడి లక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి, హెచ్.డి.సి. గుడివాడ సాంబశివరావు, చిరుమామిళ్ల చిన్ని, కపారావు, ఆవుల విజయ్, మున్నాభాయ్ పాల్గొన్నారు .

ముగిసిన సెంట్రల్ జోన్ క్రీడా పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జేఎన్టీయూకే, స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీల సంయుక్తంగా నిర్వహించిన సెంట్రల్ జోన్ టోర్నమెంట్-2023 క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. పురుషుల, మహిళా విభాగాలలో వేరు వేరుగా వాలీబాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్ క్రీడలకు పోటీలు నిర్వహించిన విషయం విధితమే. విశాఖ, తూర్పు, పశ్చిమ, కష్ణా గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి ఈ పోటీలకు 198 జట్లు పోటీపడినట్లు సెంట్రల్ జోన్ టోర్నమెంట్-2023 చైర్మన్, కళాశాల ప్రిన్సిపల్ డా. జి.వి. ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ తెలియజేశారు. బుధవారం రాత్రి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ పోటీలు ఆహూతులను పరవశింపజేశాయి. ఏ క్రీడకు అదే ఎంతో వైవిధ్యంగా సాగినట్లు, లీగ్ పద్ధతిలో వివక్షకు తావు లేకుండా ఫైనల్ జట్లను ఎంపిక చేసినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మత్తి శివ శంకర్ తెలిపారు. విద్యార్థులతో పాటుగా ఆయా కళాశాలల ఫీజికల్ డైరెక్టర్స్ 55 మంది, జిల్లా విద్యాధికారి సహకారంతో కష్ణా జిల్లా నుండి వివిధ పాఠశాలలో ఉన్న వ్యాయామోపాధ్యాయులను రిఫరీలుగా నియమించినట్లు కన్వీనర్ డా. పి.కోదండ రామారావు తెలిపారు. పురుషుల విభాగంలో వాలీబాల్ క్రీడలలో విన్నర్స్ గోదావరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలాజి, రాజమండ్రి, రన్నర్స్ ప్రగతి ఇంజనీరింగ్ కాలేజ్, సూరంపాలెం, కబడ్డీ లో విన్నర్స్ అమత సాయి ఇంజనీరింగ్ కాలేజ్, పరిటాల, రన్నర్స్ శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్, గుడ్లవల్లేరు, టేబుల్ టెన్నిస్ లో విన్నర్స్ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, కాకినాడ, రన్నర్స్ శ్రీ వాసవి ఇంజనీరింగ్ కాలేజ్, తాడేపల్లిగూడెం, బాల్ బ్యాడ్మింటన్ లో విన్నర్స్ శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్, గుడ్లవల్లేరు, రన్నర్స్ ఎస్.ఆర్.కె. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, విజయవాడ నిలిచాయి. మహిళా విభాగంలో వాలీబాల్ క్రీడలలో విన్నర్స్ శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్, గుడ్లవల్లేరు కాగా రన్నర్స్ సింట్ మెరిస్, గుంటూర్, కబడ్డీ లో విన్నర్స్ శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్, గుడ్లవల్లేరు నిలవగా రన్నర్స్ కాకినాడ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కాకినాడ నిలిచాయి. విజేతలకు ట్రోఫీలను సెంట్రల్ జోన్ టోర్నమెంట్ - 2023 చైర్మన్ డా. జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్, కన్వీనర్ డా.పి.కోదండ రామారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, కళాశాల డైరెక్టర్ డా. బి.కరుణ కుమార్, యాజమాన్య సలహాదారులు డా. పి. రవీంద్ర బాబు చేతుల మీదుగా అందజేశారు.




పఠనాసక్తి పెంపునకు చర్యలు : కలెక్టర్

వేమూరి బలరాంకు జైని సాహిత్య పురస్కారం ప్రదానం 'అతడే ఒక సైన్యం' చిత్రం ప్రారంభం



వేమూరి బలరాంకు జైని సాహిత్య పురస్కారం ప్రదానం చేస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: సాంకేతిక పరిజ్ఞానం నిరంతరం విస్తరిస్తున్న ప్రస్తుత కాలంలో పుస్తక పఠనానికి ఆదరణ తగ్గుతోందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పుస్తక పఠనంపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. జైనీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ జైని సాహిత్య పురస్కారాన్ని గురువారం స్వాతి చినుకులు గ్రంథానికిగాను ప్రముఖ సంపాదకులు వేమూరి బలరాంకు అందజేశారు. పురస్కారంతోపాటు లక్ష రూపాయల నగదు బహుమతిని అందించారు. గాంధీనగర్‌లోని ఓ హోటల్లో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ సమాజ పరిస్థితులకు అనుగుణంగా వేమూరి బలరాం స్వాతి పత్రికను దిగ్విజయంగా కొనసాగిస్తున్నారని అన్నారు. ఐదు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న వారపత్రికను ఇప్పటికీ పాఠకుల్లో ఆదరణ తగ్గకుండా తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్వాతి బలరాం జీవితం ఆధారంగా డాక్టర్ ప్రభాకర్ జైని దర్శకత్వంలో నిర్మిస్తున్న "అతడే ఒక సైన్యం" చిత్రం చిత్రీకరణను ప్రారంభించారు. సినీగీతాల ఆడియో ఆవిష్కరించారు. చిత్ర దర్శకుడు ప్రభాకర్ జైనీ మాట్లాడుతూ ఒక పత్రికా సంపాదకుని జీవితంపై బయోపిక్ రూపొందించడం గతంలో ఎవరూ చేయలేదని పేర్కొన్నారు. పురస్కార గ్రహీత వేమూరి బలరాం మాట్లాడుతూ ఒక పత్రికకు సంపాదకుడుగా ఉండాలంటే మంచి పాఠకుడిగా ఉండాలన్నది తాను నమ్మిన సిద్ధాంతమే స్వాతి పత్రిక విజయానికి కారణమన్నారు. తనకు లభించిన పురస్కారంతోపాటు నిర్వాహకులు ఇచ్చిన లక్షరూపాయల నగదును జిల్లాలో విద్యార్థి వసతి గహాల అభివద్ధి నిమిత్తం కలెక్టర్‌కు బలరాం అందజేశారు. మల్లెతీగ పత్రిక సంపాదకులు కలిమిశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, పౌరసరఫరాల శాఖ మినిస్టర్ ఓడిసి మారం రామకష్ణ, డీఈవో చైతన్య జైనీ, బయోపిక్ చిత్ర నిర్మాత విజయలక్ష్మి జైని, సుప్రసిద్ధ కవి బిక్కి కష్ణ, ప్రముఖ కథా రచయిత చంద్రశేఖర ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న అల్ట్రాటెక్ సంస్థ ప్రతినిధులు

సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి అల్ట్రాటెక్ సహకారం

ప్రజాశక్తి-విజయవాడ: నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థుల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న వసతి గృహాల అభివృద్ధిలో అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ సహకారం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జిల్లాలో సంక్షేమ వసతి గృహల అభివృద్ధికి అల్ట్రాటెక్ సిమెంట్ సిఎస్ఆర్ ఫండ్‌లో భాగంగా రూ.25 లక్షల ఆర్థిక సహాయపు చెక్‌ను గురువారం సంస్థ ప్రతినిధులు నగరంలోని కలెక్టర్ కార్యాయలంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించేందుకు నిర్వహించే సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నప్పటికి దాతల సహకారంతో మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల రూపు రేఖలను మార్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతులను కల్పించేందుకు దాతల సహకారం అవసరమన్నారు. వసతి గృహాలను అభివృద్ధి చేసేందుకు జగ్గయ్యపేట సమీపంలోని బూదవాడ నందు గల అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 25 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్ అందించిన నిధులతో జిల్లాలోని 14 ఎస్సీ, ఎస్టీ, బిసీ సంక్షేమ వసతి గృహాలలో నాడు-నేడు మాదిరిగా అవసరమైన రక్షిత మంచినీటి వసతి ఏర్పాట్లు, మరుగుదొడ్డు, కిచెన్ షెడ్లు నిర్మాణం, ఫర్నిచర్, విద్యుత్ పరికరాల ఏర్పాటు, పెయింటింగ్స్‌కు ఉపయోగించి వసతి గృహాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్‌కు చెక్‌ను అందజేసిన వారిలో అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెండ్ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెట్ డా.కె.శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ ఎ.వి.ఎన్ సతీష్‌కుమార్, సంస్థ ప్రతినిధులు జి.రజేష్, డి.జయదేవ్ తదితరులు ఉన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-భవానీపురం: విద్యుతాఘాతంతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అనుసూరి సీతమ్మ, ఏడుకొండలు కుటుంబంతో కలిసి సత్యనారాయణపురంలో నివాసం వుంటున్నారు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమారుడు అనుసూరి వీర రాఘవులు (30) కి వివాహం కాలేదు. అయితే గత పది సంవత్సరాల నుండి విజయవాడ భవానీపురం బైపాస్ రోడ్డు విద్యాధరపురం ఆర్టీసీ బస్ డిపో సమీపంలోని చెట్ల క్రింద పుచ్చకాయలు వ్యాపారం చేస్తున్నాడు. ఈ నెల 29వ తేదీ రాత్రి 10.45 గంటలకు వీర రాఘవులు తన పుచ్చకాయల వ్యాపారం ముగింపు సమయంలో తన బండికి ఉన్న కరెంటు బల్బు తీస్తుండగా విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. పుచ్చకాయల ఓనర్ దుర్గారావు, సురేష్‌కుమార్ వెంటనే దగ్గరలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు వీర రాఘవులు మృతిచెందినట్లు ధృవీకరించారు. సమాచారం అందుకున్న భవానీపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సీతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ బి.అనూష కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-కంచికచర్ల: విద్యుత్తు మరమ్మతుల కారణంగా కంచికచర్ల పరిధిలోని పలు ప్రాంతాలలో ఈ నెల 31న శుక్రవారం ఉదయం 7:30 నుంచి 11:30 గంటల వరకు విద్యుత్తు నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొట్టిముక్కల రోడ్డు, జుజ్జూరు రోడ్, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో మరమతుల నిమిత్తం విద్యుత్తును నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయండి



18వ డివిజన్‌లో...



రెడ్డిగూడెంలో...

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక, కర్షక, ప్రజానుకూల విధానాల అమలు కోసం సిఐటియు దాని అనుబంధ రంగాలు వచ్చే నెల 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజయవాడలో ఆయా డివిజన్లలో గురువారం వివిధ రూపాల్లో ప్రచారం జరిగింది. రాణిగారితోట 17, 18 డివిజన్ల పరిధిలో సిఐటియు నాయకులు, కార్యకర్తలు కరపత్రాలను పంపిణీ చేస్తూ పాదయాత్ర ద్వారా ప్రచారం చేశారు. అనంతరం సుందరయ్య గ్రంథాలయం సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి సిఐటియు నాయకులు తమ్మిన చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిదేళ్ల కాలంలో దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకొని, సామాన్యులపై భారాలు పెంచుతున్నారని విమర్శించారు. మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుందని, దీనిలో భాగంగానే ఢిల్లీలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు సిటీ కార్యదర్శి కోటి, నాయకులు కందుకూరి వెంకటేశ్వరరావు, వై కృష్ణ, కందుకూరి వెంకటేశ్వరరావు, ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: చలో ఢిల్లీని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్ కోరారు. రెడ్డిగూడెం అమర్ భవన్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అన్ని రంగాల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మతం పేరుతో ప్రజలను విడగొట్టి పాలిస్తుంన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, ఎలక్ట్రికల్ వర్కర్ తాల్లడ నాగరాజు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



నేడు డయల్ యువర్ సిపి

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో ప్రతి శుక్రవారం జరుగుతున్న "డయల్ యువర్ పోలీస్ కమీషనర్" కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడును. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా నేరుగా ప్రజలు మాట్లాడేందుకు ప్రతి శుక్రవారం "డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమం" ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించబడును.ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు కమీషనర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 0866-2490613 నెంబర్ కు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ కమీషనర్‌కు తెలుపుకోవచ్చునని సి.పి కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.

రసవత్తరంగా జగ్గయ్యపేట 'బార్' ఎన్నికలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఎన్నికలు రసవత్తంగా మారాయి. జరగనున్న జగ్గయ్యపేట బార్ అసోసియేషన్‌లో మొత్తం 69 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో ఇద్దరు ప్రెసిడెంట్ పదవికి, మరో ఇద్దరు జనరల్ సెక్రెటరీ పదవికి పోటీలో ఉన్నారు. మిగిలిన పదవులు ఏకగ్రీవం అయ్యాయి. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా అన్నెపాక సుందర్‌రావు, అన్నెపాక కాంతారావు పోటీ పడుతుండగా, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అభ్యర్థులుగా ఎలమంచిలి నాగ రాజేంద్రప్రసాద్, మెట్టెల వీరాంజనేయులు పోటీపడుతున్నారు. అన్నెపాక సుందర్‌రావు గతంలో ఐదు సంవత్సరాలు పాటు బార్ ప్రెసిడెంట్‌గా చేసిన అనుభవంతో పాటు గతంలో చేసిన అభివృద్ధి పనులు తనను గెలిపిస్తాయని ధీమాతో ఉన్నారు. అన్నెపాక కాంతారావు గతంలో ప్రెసిడెంట్‌గా పోటీ చేసి ఓడిపోవడం, మరోమారు జనరల్ సెక్రటరీగా పోటీ చేసి గెలుపొందడం జరిగింది. సీనియర్ న్యాయవాదిగా న్యాయవాదులతో తనకున్న సన్నిహిత సంబంధం దృష్ట్యా తాను గెలుస్తానని గెలుపు ధీమాతో అన్నారు. ఇప్పటికే ప్రచారం గడువు ముగియగా ఎవరికి వారే గెలుపు ధీమాతో ఉన్నారు. 69 మంది న్యాయవాదుల్లో 9 మంది న్యాయవాదులు న్యూట్రల్‌గా ఉన్నారు. ఈ తొమ్మిది మంది న్యాయవాదుల ఓట్లు ఎవరికి పడితే వారే గెలుస్తారని తెలుస్తుంది. గెలుపు ఓటములు తెలియాలంటే శుక్రవారం సాయంత్రం ఐదు గంటల వరకు వేచి చూడాల్సిందే.

అభివృద్ధికి కృషి : సుందరరావు

కోర్టులో ఇతర అభివృద్ధి పనులతో పాటు న్యాయవాదులకు మంచినీటి సౌకర్యం కల్పిస్తామని సుందరరావు తెలిపారు. కోర్టులో సిబ్బంది తక్కువగా ఉన్నందున పెరిగిన పని భారంపై న్యాయమూర్తుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. గతంలో తాను ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో మంజూరైన బార్ అసోసియేషన్ స్థలంలో బిల్లింగ్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. న్యాయవాదులకు ప్రభుత్వం నుండి గాని ప్రభుత్వేతర సంస్థల నుండి గాని లబ్ధి చేకూర్చేలా చూస్తానన్నారు.

సంక్షేమానికి పెద్దపీట : కాంతారావు

తాను బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైతే న్యాయవాదుల ఆత్మ గౌరవాన్ని కాపాడతానని కాంతారావు చెప్పారు. ప్రతి న్యాయవాది సంరక్షణ కోసం బార్‌కు కావలసిన అన్ని వసతులు, న్యాయవాదులకు వచ్చినటువంటి కష్టాన్ని బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి తీర్చుటకు ప్రయత్నం చేస్తానన్నారు. బార్ కు బెంచ్ కు తారతమ్యం లేకుండా అందరినీ సమానంగా ఉండేటట్లు చూడటం, న్యాయవాదుల సంక్షేమం కోసం కషి చేయడంతో పాటు ప్రభుత్వం నుండి రావలసిన సౌకర్యాలను న్యాయవాదులు అందించడం, బార్ లో కావలసిన వసతులు న్యాయవాదులందరుతో కలిసి సమిష్టిగా పనిచేసి వాటిని సంపాదించుకోవడం జరుగుతుందన్నారు.

జిల్లా కార్యాలయాలకు దారేదీ?

● జిల్లాల పునర్విభజన జరిగి ఏడాది పూర్తి : లక్షలు వెచ్చించి అభివృద్ధి చేసిన భవనం అక్కరకు రానివైనం



ఆధునీకరించిన బందరు కిళ్లీ, సోడా, బీడీ వర్తక సంఘ భవనం ఇదే...

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

జిల్లా విభజన జరిగి సంవత్సర కాలం కావస్తున్నా వివిధ ప్రభుత్వ కార్యాలయాల కోసం అభివృద్ధి చేసిన స్థానిక బందరు కిళ్ళీ, సోడా, బీడీ వర్తక సంఘ భవనాన్ని అలంకారంగా వదిలేయడం పలు విమర్శలకు తావిస్తోంది. రూ లక్షలు వెచ్చించి అభివృద్ధి చేసిన భవనం అక్కరకు రాకుండా పోతోంది. జిల్లా ఆఫీసులకు దారి కోసం కనీసం భవనం ముఖద్వారం ముందున్నన్న ఆక్రమణలు సైతం అధికారులు ఖాళీ చేయించ లేకపోయారన్న వాదనలున్నాయి. అభివృద్ధి చేసిన భవనం ప్రస్తుతం పిచ్చి మొక్కలతో శిధిలావస్థకు చేరిన భవనాన్ని తలపిస్తోంది. గుర్తొచ్చినప్పుడల్లా ఏదో ఒక చిన్నపాటి మరమ్మతులు చేస్తున్నట్లు అధికారులు నటిస్తూ కాలం గడుపుతున్నారు. భవనంతో వివిధ కార్యాలయాల ఏర్పాటకు కల్పించిన వసతులు పాడైతున్నాయి. పాలకుల నిర్ణయాల వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా ఆఫీసులు ఇక్కడకు రాకపోవటానికి పైస్థాయిలో రాజకీయ ఒత్తిడి కారణమని తెలుస్తోంది. శాఖ ఆఫీసుల్లో సర్దుకుంటూ కొన్ని, అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. అప్పట్లో విజయవాడ నుంచి వచ్చే కార్యాలయాలను నగరంలో ఏర్పాటు చేసే క్రమంలో నోబుల్ కళాశాల సమీపంలో ఉన్న బందరు కిళ్ళీ, సోడా, బీడీ వర్తకసంఘ భవనంలో అనేక కార్యాలయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాలో ప్రభుత్వ పరంగా 65 వరకు జిల్లా స్థాయి కార్యాలయాలు ఉన్నాయి. ఉధ్యానవనశాఖ ఏడీ, ఆత్మ పీడీ, సమాచారశాఖ డిడి, భూగర్భ జల వనరులశాఖ డీడీ, మైనింగ్ శాఖ డీడీ, జిల్లా అటవీశాఖ సామాజిక వనవిభాగం, టెరిటోరియల్, పరిశ్రమలశాఖ తదితర కార్యాలయాలకు భవనంలో గదులు కేటాయించారు. జిల్లా పరిశ్రమలు, సమాచారశాఖ పలువురు విభాగాల అవసరాలకు అనుగుణంగా గదులను ఆధునీకరించారు. దాంతో అధికారులు అక్కడ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. మరుగుదొడ్ల నిర్మాణం, ఇతర వసతుల కల్పనకు అటవీశాఖ తొలుత ఇక్కడ రూ.లక్షలు వ్యయం చేసింది. వసతులన్ని కల్పించినా అధికారులు వచ్చేందుకు విముఖత చూపిస్తున్నారని భవనాన్ని నిరుపయోగంగా వదిలేశారు. జిల్లా సమాచారశాఖ కార్యాలయాన్ని ముఖ్య ప్రణాళిక విభాగ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో ఉద్యానశాఖ, ప్రకృతి వ్యవసాయం విభాగాలు కొనసాగుతున్నాయి. జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగ కార్యాలయాన్ని స్థానికంగా ఉన్న డీఈ కార్యాలయంలోనే ఓ పక్కన నిర్వహిస్తున్నారు. జిల్లా పౌరసరఫరాలు, ఆటవీ శాఖ కార్యాలయం, భూగర్భ జలవనరులు, జిల్లా రవాణాశాఖ ఇలా అనేకం అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. అభివృద్ధి చేసిన భవనం అక్కరకు రాకుండా పోయింది. అనేక కార్యాలయాలు ఆ శాఖలకు సంబంధించిన భవనాల్లో సర్దుకుంటే, మరికొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని అభివృద్ధి చేసిన భవనాన్ని వినియోగంలోకి తీసుకురావడంతో పాటు క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని, కార్యాలయాలు అభివృద్ధి చేసిన భవనంలో కార్యకలాపాలు సాగించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

శాఖ ఆఫీసుల్లో సర్దుకుని కొన్ని, అద్దె భవనాల్లో కొన్ని కొనసాగుతున్న వైనం





కార్యాలయాలు నిరుపయోగం.. జోరుగా పశువుల సంచారం





3 వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు గురువారం ఘనంగా



దేవాలయ కమిటీ పెద్ద పాండును సత్కరిస్తున్న సర్పంచ్ తదితరులు

నిర్వహించారు. మూడు వేల మందికి అన్నదానం చేశారు. గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు దంపతులు రజక రామాలయంలో సీతారాములను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు దేవాలయానికి వెళ్లి రాములవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నామని సర్పంచ్ సౌజన్య తెలిపారు. అనంతరం దేవాలయ కమిటీ పెద్ద పాగోలు పాండురంగరావు(పాండు)ను, సర్పంచ్ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సత్కరించారు.

పంచలోహ ఉత్సవమూర్తుల విగ్రహాలు అందజేత

ప్రజాశక్తి-మొవ్వ

శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామిభక్తమండలి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన




శ్రీరామనవమి వేడుకలకు కూచిపూడి అగ్రహారీకుల సారధ్యంలో రూ.2.35 లక్షల విలువ గల హనుమత్ సీతా లక్ష్మణ సమేత శ్రీ రామచంద్ర మూర్తి పంచలోహ ఉత్సవ మూర్తుల విగ్రహాలను గురువారం బహుకరించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. కళ్యాణ వేడుకలు,పూజాకార్యక్రమాల అనంతరం విగ్రహామూర్తులను స్థానిక శివాలయంలో భద్ర పర్చేందుకు ఏర్పాట్లు చేశారు.

'చలో శృంగవృక్షం'నకు పోలీసులు బ్రేక్

ప్రజాశక్తి-అవనిగడ్డ

కాకినాడ జిల్లా తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో ఇటీవల దళిత యువకులపై దాడి చేసి ఒక యువకుడిని హత్య చేయటాన్ని నిరసిస్తూ దళిత సంఘాలు, మాల మహానాడు ఇచ్చిన పిలుపుమేరకు గురువారం చలో శృంగవృక్షం కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమానికి మాల మహానాడు కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్ళకుండా జిల్లా అధ్యక్షులు గోవా గోవర్ధన్‌ను బుధవారం రాత్రి 10 గంటల సమయంలో గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ శంగవృక్షం కార్యక్రమాన్ని భగ్నం చేయమని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో దళిత నేతలను రాత్రి సమయంలో పోలీసుల హౌస్ అరెస్టులు చూపించడం, నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికీ, భావ ప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకమన్నారు. ప్రభుత్వానికి చేతనైతే అమాయక ఎస్సీలపై అత్యాచారాలు, హత్యలు అరికట్టాలని లేదా వారి ఆత్మ రక్షణకు ఆయుధాలు ఇవ్వాలని గోవర్ధన్ డిమాండ్‌చేశారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న జంపాన శ్రీనివాసగౌడ్ తదితరులు

సహ చట్టం కమిటీలు ఏర్పాటుచేయాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో సమాచార హక్కు చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయటానికిగానూ జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రధాన కమిషనర్ ఆర్.మహబూబ్ భాషాను స.హ.చట్టం కార్య కర్తలు కాటూరి గౌతమి, నారగాని రజని, కె.సురేష్ కలిసి విన్నవించారు. దీనికి స్పందించిన భాషా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడగా ఆయన ఉత్తర్వులు జారీచేశారు. సమాచార హక్కు చట్టం అమలు కోసం జిల్లాలో ఇద్దరు కార్యకర్తలను నియమించాలని, జిల్లా కలెక్టర్ కో-ఆర్డినేటర్, జిల్లా రెవిన్యూ అధికారి నోడల్ ఆఫీసర్ జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలని ఆ ఉత్తర్వులలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఖాతాదారులకు జ్యూట్ బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్, విశ్వనాథపల్లి వ్యవసాయ సహకార పరపతి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఖాతాదారులకు పర్యావరణానికి హాని కలిగించని జ్యూట్ బ్యాగులను పిఎసిఎస్ చైర్ పర్సన్ తోట వెంకట నాంచారమ్మ చేతుల మీదగా పిఎసిఎస్ ఖాతాదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయ చైర్ పర్సన్



ముప్పిరిశెట్టి శ్రీనివాసరావు, తోట వెంకట దామోదర్, తండు రమేష్, కొండవీటి వెంకట రామయ్య, కొండవీటి రమేష్, విఆర్‌ఓ బత్తుల వెంకటేశ్వరరావు, వైయస్సార్ సిపి నాయకులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

గరికిపాటికి సన్మానం

ప్రజాశక్తి-అవనిగడ్డ

99 టీవీ అమరావతి బ్యూరోగా ఉద్యోగోన్నతి పొందిన అవనిగడ్డ ప్రెస్ క్లబ్ సభ్యులు గరికపాటి సాంబశివరావు(శివ)ను ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. వేకనూరుకు చెందిన సాంబశివరావు తొలుత అవనిగడ్డ నియోజకవర్గ శ్రేయస్ న్యూస్ ఛానల్ రిపోర్టర్‌గా జర్నలిస్టుగా బాధ్యతలు స్వీకరించారు.



సత్కరిస్తున్న జర్నలిస్టులు

అనంతరం కృష్ణాజిల్లా ఇన్చార్జిగా పనిచేశారు. అనతికాలంలోనే బ్యూరోగా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా సాంబశివరావును అవనిగడ్డ ప్రెస్ క్లబ్ సభ్యులు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రెస్ క్లబ్ సభ్యులు కోట సుబ్బారావు, బాసు లంక బాబు, సుబ్రహ్మణ్యం, యర్రంశెట్టి సుబ్బారావు, బి డి ఆర్ జి సుధీర్, కోట యూరి గగారిన్, ఇమిడి శెట్టి వెంకట్, ఇమ్మిడిశెట్టి రామారావు, సింహాద్రి జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బంది భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు-2 పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సిడిపివో జి.మంగమ్మ ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు 21 నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణం పొందిన స్థానికంగా వివాహితరాలై ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు ఎస్‌సి, ఎస్‌టి, బిసి కులధృవీకరణ, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్, రేషన్‌కార్డులను దరఖాస్తుతో జత చేసి ఏప్రిల్ 4వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు పెనమలూరు మండలం కానూరులోని సిడిపివో కార్యాలయంలో వ్యక్తిగతంగా అందజేయాలని మంగమ్మ తెలిపారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : కృష్ణాజిల్లా చిన్న అవుటపల్లిలోని డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల సౌజన్యంతో డివైఎఫ్ఐ, పౌర సంక్షేమ సంఘం, ఐద్వా ఆధ్వర్యాన శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ కృష్ణాహోటల్ సెంటర్ (సిపిఎం ఆఫీసు పక్కన) వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ (ఒంట్లో గడ్డలు, పుండ్లు, గాయాలకు చికిత్స), ఊపిరితిత్తులు విభాగం, బిపి, షుగర్, ఎముకులు, కీళ్లు (ఆర్థోపెడిక్), గుండెకు సంబంధించి ఇసిజి వంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.

టెన్త్ పరీక్షలపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. ప్రైవేటుగా 2,501 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొత్తం 22,436 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లాలో 154 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కేంద్రాల్లో రెగ్యులర్ విద్యార్థులు 27,329 మంది పరీక్షలు రాయనున్నారు. వీరిలో బాలురు 13,793 మంది, బాలికలు 13,536 మంది, ప్రైవేటుగా 2,805 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. మొత్తం 30,134 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. రెండు జిల్లాల్లో 297 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 52,570 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. 297 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 297 మంది డిపార్ట్‌మెంటర్ అధికారులను నియమించారు. సి పరీక్షా కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షల నిర్వహణపై వీరికి ఉన్నతాధికారులు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు.

పరీక్షా కేంద్రాల్లో అవకతవకలు జరిగితే ఆ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లదే బాధ్యత. కృష్ణాలో ఐదు, ఎన్‌టిఆర్ జిల్లాలో ఐదు చొప్పున మొత్తం 10 ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు నిరంతరం పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తారు. వేసవి దష్ట్యా తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలు చేరుకోడానికి అవసరమైన బస్సులను ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులు కూర్చోవడానికి అవసరమైన బెంచీలు లేని పక్షంలో మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారు. జిల్లా కేంద్రాలైన మచిలీపట్నం, విజయవాడల్లో 24 గంటలూ పని చేసే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. నాడు- నేడు కింద చేపట్టిన పనులు అసంపూర్తిగా ఉన్న పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను రద్దుచేశారు. మరో పాఠశాలలో ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేశారు.

'చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ

పెనమలూరు : ఏప్రిల్ ఐదో తేదీన జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గురువారం పెనమలూరు మండలంలోని వైఎస్ఆర్ తాడిగడపలో సిఐటియు కార్మికులు వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, సిఐటియు గ్యాస్ కంపెనీ నాయకులు సిహెచ్.రాంబాబు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పుసులూరి లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు దమ్మాటి లక్ష్మి, మహిళా సంఘం నాయకులు సిహెచ్.భవాని, ఐద్వా మండల కార్యదర్శి పుసులూరి పాత లక్ష్మి, వత్తి సంఘాల నాయకులు కుప్పిలి సత్యనారాయణ పాల్గొన్నారు.



గ్రామ పంచాయతి - బుద్దాలపాలెం
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. నిల్/2023 — **ది. 18-3-2023**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, బుద్దాలపాలెం గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 31-3-2023వ తేది ఉదయం 11.00 గంటల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12-00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్యపనులు నిర్వహణకు ఇద్దరు వ్యక్తుల సేవలు	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
2.	వీధిలైట్లు రిపేరు నిమిత్తం ఎలక్ట్రీషియన్ ఒక వ్యక్తిని సప్లైచేయుట	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
3.	ట్యాంక్ వాచర్-మోటారు ఆపరేటరు ఒక వ్యక్తి	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-

నోట్: గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

సం// పి.డి. శ్రీనివాస్
పంచాయితీ కార్యదర్శి, బుద్దాలపాలెం
మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.

గ్రామ పంచాయతి - తుమ్మలచెరువు
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. నిల్/2023 — **ది.21-3-2023**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, తుమ్మలచెరువు గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 31-3-2023వ తేది మధ్యాహ్నం గం॥ 12.00 ని॥ల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 1-00 ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్యపనులు నిర్వహణకు ఇద్దరు వ్యక్తులను సప్లయి చేయుట	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
2.	వీధిలైట్లు రిపేరు నిమిత్తం ఎలక్ట్రీషియన్ ఒక వ్యక్తిని సప్లైచేయుట	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
3.	ట్యాంక్ వాచర్-మోటారు ఆపరేటరు ఒక వ్యక్తి	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-

నోట్: గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

సం// పి.డి. శ్రీనివాస్
పంచాయితీ కార్యదర్శి, తుమ్మలచెరువు
మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.

గ్రామ పంచాయతి - వాడపాలెం
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. నిల్/2023 — **ది.20-3-2023**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, వాడపాలెం గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 31-3-2023వ తేది మధ్యాహ్నం గం॥ 3.00 ని॥ల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు సాయంత్రం గం॥ 4-00 ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్యపనులు నిర్వహణకు ఇద్దరు వ్యక్తులను సప్లయి చేయుట	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
2.	ఎలక్ట్రీషియన్ పనులు నిర్వహణకు ఒక వ్యక్తి సేవలు	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
3.	ట్యాంక్ వాచర్-మోటారు ఆపరేటరు ఒక వ్యక్తి	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-

నోట్: గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

సం// పి.డి. శ్రీనివాస్
పంచాయితీ కార్యదర్శి, వాడపాలెం
మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.

గ్రామ పంచాయతి - కె.పి.టి.పాలెం
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. నిల్/2023 — **ది. 20-3-2023**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, కె.పి.టి.పాలెం గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 31-3-2023 వ తేది సాయంత్రం గం॥ 4.00 ని॥ల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు ఉదయం గం॥ 5-00 ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్యపనులు నిర్వహణకు ఇద్దరు వ్యక్తులను సప్లయి చేయుట	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
2.	వీధిలైట్ల నిర్వహణకు ఇద్దరు వ్యక్తులను సప్లయి చేయుట	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
3.	ట్యాంక్ వాచర్-మోటారు ఆపరేటరు ఒక వ్యక్తి	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-

నోట్: గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

సం// పి.డి. శ్రీనివాస్
పంచాయితీ కార్యదర్శి, కె.పి.టి.పాలెం
మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.

గ్రామ పంచాయతి - నెలకుర్రు
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. నిల్/2023 — **ది. 22-3-2023**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, నెలకుర్రు గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.31-3-2023వ తేది మధ్యాహ్నం గం॥ 2.00 ని॥ల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 3-00 ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్యపనులు నిర్వహణకు ఇద్దరు వ్యక్తులను సప్లయి చేయుట	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
2.	వీధిలైట్లు రిపేరు నిమిత్తం ఒక వ్యక్తిని సప్లైచేయుట	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
3.	ట్యాంక్ వాచర్-మోటారు ఆపరేటరు ఒక వ్యక్తి	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-

నోట్: గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

సం// పి.డి. శ్రీనివాస్
పంచాయితీ కార్యదర్శి, నెలకుర్రు
మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.

గ్రామ పంచాయతి - ఎస్.ఎన్.గొల్లపాలెం
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. నిల్/2023 — **ది. 20-3-2023**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, ఎస్.ఎన్.గొల్లపాలెం గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.31-3-2023వ తేది ఉదయం 11.00 గం॥ల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 12-00 ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్యపనులు నిర్వహణకు ఇద్దరు వ్యక్తులసేవలు	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
2.	వీధిలైట్లు రిపేరు నిమిత్తం ఎలక్ట్రీషియన్ ఒక వ్యక్తి సేవలు	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-

నోట్: గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

సం// వి.రాంబాబు
పంచాయితీ కార్యదర్శి, ఎస్.ఎన్.గొల్లపాలెం
మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.

గ్రామ పంచాయతి - సుల్తానగరం
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. నిల్/2023 — **ది. 20-3-2023**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, సుల్తానగరం గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.31-3-2023వ తేది మధ్యాహ్నం 01.00 గం॥ల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 02-00 ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్యపనులు నిర్వహణకు ఇద్దరు వ్యక్తులసేవలు	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
2.	వీధిలైట్లు రిపేరు నిమిత్తం ఎలక్ట్రీషియన్ ఒక వ్యక్తి సేవలు	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-

నోట్: గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

సం// వి.రాంబాబు
పంచాయితీ కార్యదర్శి, సుల్తానగరం,
మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.

గ్రామ పంచాయతి - పెదపట్నం
టెండరు ప్రకటన


ఆర్.సి.నెం. నిల్/2023 — **ది. 20-3-2023**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, పెదపట్నం గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.31-3-2023వ తేది మధ్యాహ్నం 01.00 గం॥ల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 02-00 ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	వీధిలైట్లు రిపేరు నిమిత్తం ఎలక్ట్రీషియన్ ఒక వ్యక్తి సేవలు	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-
2.	ట్యాంకు వాచర్ మోటార్ ఆపరేటర్ ఒక వ్యక్తి సేవలు	ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు	రూ. 1000/-

నోట్: గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

సం// పి.శ్రీహరిరావు,
పంచాయితీ కార్యదర్శి, పెదపట్నం
మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.



మొవ్వ మండలంలో



పెదపారుపూడి మండలంలో

వైభవంగా శ్రీరామనవవి వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

శ్రీ రామ నవమి వేడుకలు జిల్లాలోని అన్ని ఆలయాల్లో గురువారం వైభవంగా జరిగాయి. **గుడ్లవల్లేరు :** మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామ నవమి పండుగ సందర్భంగా దేవాలయాల్లో సీతారామ కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గుడ్లవల్లేరు రామాలయం వద్ద ఆలీ హుస్సేన్ దివ్య చౌదరి దంపతులు కళ్యాణాన్ని నిర్వహించారు. **పెదపారుపూడి :** యలమర్రు, వెంట్రప్రగడ, దోసపాడు కళ్యాణోత్సవాలు వైభవంగా జరిగాయి. పెదపారుపూడిలో టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వర్ల కుమార్ రాజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పునుకొల్లు పున్నయ్య, గారపాటి బాబురావు, కమిటీ పెద్దలు నాగనబోయిన శ్రీనివాసరావు, సాపరాల శివ, పునుకొల్లు సందీప్, సాపరాల సాంబశివరావు, బొమ్మన వెంకటేశ్వరరావు, నాగనబోయిన గాంధీ, జాజుల ఏసుబాబు, కోట్నిపాటి మధు, సాయిల శ్రీనివాసరావు, అంగిరేకుల రామకృష్ణ, అప్పికట్ల గ్రామంలో కొడాలి రాజా రామ్మోహనరావు, సాయిల నాగమల్లేశ్వరరావు, కొల్లు రామచంద్రరావు, నవీన్, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ :** మొవ్వ మండలంలోని కూచిపూడి, పెదపూడి, మొవ్వ, కొండవరం, పెదముత్తేవి కోసూరు, కాజ, నిడుమోలు, చినముత్తేవి, గూడపాడు, కారకంపాడు,పెదసనగల్లు తదితర గ్రామాల్లోని రామాలయాల్లో చలువ పందిళ్ళు వేసి శ్రీ రాములోరి కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కూచిపూడి శివాలయం వద్ద వాసవి వనిత క్లబ్ సభ్యులందరూ కల్యాణ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులకు సారె అందజేశారు. వర్ల కుమార్‌రాజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. **చల్లపల్లి :** స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని శ్రీ పంచముఖ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ఘంటసాల శతానంద శాస్త్రి బ్రహ్మత్వంలో పూజలు జరిగాయి. గోవాడ చంటి దంపతులు కళ్యాణం, నిర్వహించారు. ఆలయ అర్చకులు జమలాచార్యులు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. **అవనిగడ్డ :** అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. కోదండ రామాలయాలు, అభయ ఆంజనేయస్వామి ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ట్రస్టీలు సభ్యులు కళ్యాణంలో పాల్గొన్నారు. మోదుమూడిలో ఃవేడుకల్లో బచ్చు నరసింహారావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పశువులకు టీకాలను వేయించాలి

పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు మాధవరావు

ప్రజాశక్తి-గుడివాడ

రైతులు పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు ప్రభుత్వం ఎఫ్ఎండిసిపి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుండి ఏప్రియల్ 24వరకు పశు వైద్య శాల వద్ద ఉచితంగా అందించే టీకాలను వేయుంచుకోవాలని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు మాధవరావు తెలిపారు. స్థానిక పశు వైద్యశాలలో పశువుల కాపరులు, పశువుల యాజమానులకు గాలికుంటు వ్యాధిపై ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. పశువులకు గాలికుంటు వ్యాధి సోకినపుడు అధిక జ్వరం, నాలుక, ముక్కుపైన కాలిగిట్టలపై బొబ్బలు, పోక్కులు వస్తాయన్నారు. పాల ఉత్పత్తి క్షీణిస్తుందన్నారు. ఈ వ్యాధిని నియంత్రించటానికి ప్రభుత్వం అందించే పశువుల టీకాలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రేడ్-2 విఆర్ఒల ప్రొబిషన్‌కు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఉమ్మడి కృష్ణాజిల్లాలో పనిచేస్తున్న గ్రేడ్ 2 విఆర్వోలకి ప్రొబిషన్‌కు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కృష్ణా జిల్లా కలెక్టర్ రంజిత్ భాష కలిసి వినతి పత్రం అందజేశారు. ఇటీవల గుడివాడ విఆర్ఒ అనిల్ పై ఏకపక్షంగా పోలీసులు కేసు నమోదు చేయటం సరికాదని పేర్కొన్నారు. ఆ విషయంలో కూడా న్యాయం చేయాలని కోరారు. వీఆర్వోల సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ల లిస్ట్ కూడా మరల పెట్టి విఆర్వోలుకు సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వీఆర్ఏ నుండి అర్హులైన వారికి గ్రేడ్ 2 విఆర్ఓ లు గా ప్రమోషన్లు కల్పించాలని కోరారు. గుడివాడ ఆర్డిఓ పద్మావతి కలిసి విఆర్ఓ అనిల్ పై పెట్టిన కేసును ఉపసంహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి మిరియాల లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకులు గోపాలకష్ణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కొడాలి సందీప్ , సహా అధ్యక్షుడు శీలం నరసింహారావు ,ప్రచార కార్యదర్శి అల్లాడ నళిని కుమార్ ,ఉయ్యూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రావు , మరియు ఇతర జిల్లా యూనియన్ సభ్యులు ఉన్నారు

ఉత్సాహంగా షటిల్ పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస్ సమితి హైదరాబాద్‌కు చెందిన గాజుల సాయి చరణ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షటిల్ పోటీలు



గురువారం ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగాయి. రెండోరోజు పోటీలను గ్రామీణ విజన్ వికాస అధ్యక్షుడు మండలి వెంకట్రామ్ ప్రారంభించారు. ఈ పోటీల్లో బుధవారం 50 జట్లు పాల్గొనగా గురువారం 8 జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు డాక్టర్ సిద్ధినేని గోపాలకృష్ణ, రావి నాగేశ్వరరావు, అశ్వరావుపాలెం సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, టిడిపి నాయకులు యాసం చిట్టిబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, యలవర్తి చిన్న, బర్మా శ్రీనివాసరావు, కోసూరి గోపిచంద్, బచ్చు రఘునాథ్, శివ విష్ణువర్ధన్ పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు జి.మారుతి, డి.శేషగిరి, ఎం.ఉదయ్ కుమార్, ఎల్.పూర్ణ, ఎ.భాను ప్రకాష్, బి.వెంకటేశ్వరరావు, బిపిఎల్ ప్రసాద్, ఆర్.శ్రీధర్ అంపైరింగ్ బాధ్యతలు నిర్వహించారు.

వైభవంగా గ్రామోత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డలోని శ్రీలంక మా అమ్మ వారి వార్షిక జాతర ఏప్రిల్ 5వ తేదీన జరగనుంది. లంకమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవం గురువారం కన్నుల పండగ నిర్వహించారు. మధ్యాహ్నం 1. 15 గంటలకు అమ్మవారిని ధూప దీప నైవేద్యాలతో గణాసారుల



విన్యాసాలతో డప్పుల వాయిద్యాలతో బయటకు తీశారు. అనంతరం గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయించి ఎడ్ల బండిపై గ్రామోత్సవానికి తరలించారు. ఆల ఈవో పి సీతారామయ్య, ఆలయ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు పర్యవేక్షించారు

గ్రామ పంచాయతి కార్యాలయము, పులిగడ్డ
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.5/2023 **తేది:29-3-2023**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, పులిగడ్డ గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-04-2023 నుండి 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 31-3-2023 తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు దిగువ తెలిపిన పనులు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై పులిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారిచే అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 4.15 ని॥లకు అప్పటి వరు హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండరు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు రూ.
1.	కాంట్రాక్టు లేబరు రక్షిత మంచినీటి సరఫరా, మోటారు ఆపరేటర్ -1 (ఒక వ్యక్తి)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	స్వీపర్, పారిశుధ్యం -1 (ఒక వ్యక్తి)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
3.	ఎలక్ట్రీషియన్, వీధి దీపాల రిపేరు వర్కర్ (ఒక వ్యక్తి)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) పంచాయతీ నిధులను బట్టి వేతనాలు చెల్లించబడును. 2) గతంలోపనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 3) ధరావత్తు చెల్లించి టెండరు వేయవలెను.

సం॥ దాసరి విజయ్‌కుమార్
సర్పంచ్
గ్రామపంచాయతీ, పులిగడ్డ

సం॥ వై.రమాకుమారి
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, పులిగడ్డ

గ్రామ పంచాయతి కార్యాలయము, దక్షిణ చిరువోలులంక
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.3/2023 **తేది:29-3-2023**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, దక్షిణ చిరువోలులంక గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-04-2023 నుండి 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 31-3-2023 తేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు దిగువ తెలిపిన పనులు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై దక్షిణ చిరువోల్లంక గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారిచే అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 4.15 ని॥లకు అప్పటి వరు హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండరు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు రూ.
1.	వీధి దీపాల రిపేరు వర్కరు (ఎలక్ట్రీషియన్ -1 (ఒక వ్యక్తి)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	స్వీపర్, పారిశుధ్యం -1 (ఒక వ్యక్తి)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) పంచాయతీ నిధులను బట్టి వేతనాలు చెల్లించబడును. 2) గతంలోపనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 3) ధరావత్తు చెల్లించి టెండరు వేయవలెను.

సం॥ సనకా సుబ్రహ్మణ్యం,
సర్పంచ్
గ్రామపంచాయతీ, దక్షిణ చిరువోల్లంక

సం॥ వై.రమాకుమారి
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, దక్షిణ చిరువోల్లంక

గ్రామ పంచాయతి కార్యాలయము, రామకోటిపురం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.2/2023 **తేది:29-3-2023**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, రామకోటిపురం గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-04-2023 నుండి 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 31-3-2023 తేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు దిగువ తెలిపిన పనులు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రామకోటిపురం గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారిచే అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 4.15 ని॥లకు అప్పటి వరు హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండరు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు రూ.
1.	కాంట్రాక్టు లేబరు ఎలక్ట్రీషియన్, వీధి దీపాల రిపేరు వర్కర్ -1 (ఒక వ్యక్తి)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	కాంట్రాక్ట్ లేబరు స్వీపర్, పారిశుధ్యం -1 (ఒక వ్యక్తి)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
3.	కాంట్రాక్ట్ లేబరు రక్షిత మంచినీటి సరఫరా, మోటారు ఆపరేటర్ -1 (ఒక వ్యక్తి)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) పంచాయతీ నిధులను బట్టి వేతనాలు చెల్లించబడును. 2) గతంలోపనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 3) ధరావత్తు చెల్లించి టెండరు వేయవలెను.

సం॥ ముడిమి లక్ష్మీతిరుపతమ్మ,
సర్పంచ్
గ్రామపంచాయతీ, రామకోటిపురం

సం॥ వై.రమాకుమారి
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, రామకోటిపురం.

మహారాజశ్రీ విజయవాడ ఫ్యామిలీ కోర్టు నందు
CRLMP No.173/2020 in M.C. No.151/2009

బిట్వీన్:
ముక్తి వెంకాయమ్మ .... పిటీషనర్
మరియు
ముక్తి నాగేంద్రరావు .... రెస్పాండెంట్
టు,
ముక్తి నాగేంద్రరావు, తండ్రి. నాగులు, డోర్ నెం.41-1/8-15, గౌతమినగర్, కృష్ణలంక, విజయవాడ.

పై పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారి ఎదుట మీ యొక్క హాజరు నిమిత్తము ది.25-4-2023నకు వాయిదా అయివున్నది. కావున మీరు పై తేదీన ఉ.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షములో తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

పెన్నేరు దుర్గా సత్యనారాయణ
పిటీషనర్ తరపున న్యాయవాది
గాంధీనగర్, విజయవాడ

మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No.43/2023 in I.A. No.246/2020 in O.S.No.665/2020

బిట్వీన్:
చుక్కబొట్ల ప్రవీణ్ .... వాది/ పిటీషనర్
మరియు
1. చుక్కబొట్ల రవికాంత్ (డైడ్)
2. చుక్కబొట్ల రమాదేవి
3. చుక్కబొట్ల నాగపద్మజ ... రెస్పాండెంట్స్

టు,
చుక్కబొట్ల నాగపద్మజ, భర్త. (లేటు) రవికాంత్, తండ్రి. యర్రబోయిన రెడ్డయ్య, శ్రీకాకుళం గ్రామం, ఘంటశాల మండలం, కృష్ణాజిల్లా - ఆర్3.

పై నెంబరు పిటిషన్‌లోని 3వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారి ఎదుట మీ యొక్క హాజరు నిమిత్తము ది.13-04-2023నకు వాయిదా అయివున్నది. కావున మీరు పై తేదీన ఉ.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణ లు ఉన్న తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షములో తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

యం. వెంకటేశ్వరరావు
పిటీషనర్ తరపు న్యాయవాది,
విజయవాడ

మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No.42/2023 in O.S.No.665/2020

బిట్వీన్:
చుక్కబొట్ల ప్రవీణ్ .... వాది/ పిటీషనర్
మరియు
1. చుక్కబొట్ల రవికాంత్ (డైడ్)
2. చుక్కబొట్ల రమాదేవి
3. చుక్కబొట్ల నాగపద్మజ ... రెస్పాండెంట్స్

టు,
చుక్కబొట్ల నాగపద్మజ, భర్త. (లేటు) రవికాంత్, తండ్రి. యర్రబోయిన రెడ్డయ్య, శ్రీకాకుళం గ్రామం, ఘంటశాల మండలం, కృష్ణాజిల్లా - ఆర్3.

పై నెంబరు పిటిషన్‌లోని 3వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారి ఎదుట మీ యొక్క హాజరు నిమిత్తము ది.13-04-2023నకు వాయిదా అయివున్నది. కావున మీరు పై తేదీన ఉ.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణ లు ఉన్న తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షములో తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

యం. వెంకటేశ్వరరావు
పిటీషనర్ తరపు న్యాయవాది,
విజయవాడ



నారాయణ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు


ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కానూరులోని నారాయణ పాఠశాలలో గురువారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, వివిధ రకాల వేషధారణలో అందరినీ అలరించారు. విద్యార్థులు ఇతరులకు ప్రేరణ కలిగించే అంశాలు ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎ.జి.ఎమ్.మురళీకిషోర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభా పాఠవాలు వారికి ఉన్న అత్యున్నతమైన సృజనాత్మక శక్తిని గురించి అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించే విధంగా మాట్లాడారు. ఆర్ఐ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాక అన్ని విషయాల్లోనూ ముందుండే విధంగా తయారు చేయడమే తమ పాఠశాల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కోఆర్డినేటర్ ముత్తారెడ్డి, ఫాతిమా, కనకదుర్గ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-కంచికచర్ల: ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మతి చెందిన ఘటన గురువారం మార్కెట్ యార్డు సమీపంలోని జాతీయ రహదారిపై జరిగింది. మండలం లోని పరిటాల గ్రామానికి చెందిన కటారపు అనిల్ కుమార్ (25) కంచికచర్ల నుండి ద్విచక్ర వాహనంపై పరిటాల వెళుతుండగా మార్కెట్ యార్డ్ సమీపంలో లారీ విజయవాడ వైపు నుండి కంచికచర్ల వస్తూ అనిల్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అనిల్ అక్కడికక్కడే మతి చెందాడు. అనిల్ నడుపుతున్న ద్విచక్ర వాహనం తీవ్రంగా దెబ్బతిన్నది. సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ నాగేంద్ర కుమార్, ఎస్ఐ సుబ్రహ్మణ్యం, ఆయన సిబ్బంది ప్రమాదం కారణంగా ఏర్పడిన ట్రాఫిక్ జామ్ ను క్రమబద్ధీకరించారు. కుమారుడి మరణ వార్త తెలుసుకొన్న అతని తల్లి మతదేహం వద్దకు చేరుకొని బోరున విలపించింది. అనిల్ తల్లి విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.అనీల్ మతదేహాన్ని ప్రైవేట్ అంబులెన్స్‌లో నందిగామ మార్చురీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పోలీసుల వద్ద లొంగిపోయాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు.

యుగంధర్ ఆచార్యకు సత్కారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: పండిత డాక్టర్ యుగంధర్ ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సాధించిన సందర్భంగా గురువారం న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్, ఎంఏఎం చైర్మన్ మహంతి వాసు, వ్యాపారవేత ఎల్. శ్రీనివాసరావు, చైతన్య క్లినిక్ డాక్టర్ కె.సురేందర్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుగంధర్ ఆచార్య కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అస్సాం నుండి గుజరాత్ వరకు 29 రాష్ట్రాల్లో 80 శాతం పైగా పుణ్యక్షేత్రాలు దర్శనం చేసుకున్నారన్నారు. అనంతరం సాయి సదానంద ఆశ్రమం చారిటబుల్ ట్రస్ట్ వారు వృద్ధులకు, పిల్లలకు భోజనాల అందజేశారు. ఈ కార్యక్రమంలో లంక శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు కె.సూరిబాబు, సంస్థ సభ్యులు దీపు, బుజ్జి, జై లక్ష్మీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా నవమి వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడిలో శ్రీరామనవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మహామండపం ఏడో అంతస్తు ధర్మపథం వేదిక వద్ద నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కల్యాణంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బుద్ధా రాంబాబు, బచ్చు మాధవీ కృష్ణ పాల్గొన్నారు. దేవస్థానం తరపున ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్, కార్యనిర్వాహణాధికారి పట్టువస్త్రాలు సమర్పించారు. 31వ తేదీ ఉదయం 11 గంటలకు రాముల వారి పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏ.వి.రవీంద్రబాబు దంపతులు గురువారం దర్శించుకున్నారు.

భవానీ ఐలాండ్‌లో...

ఎపి పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భవానీ ఐలాండ్‌లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి పర్యాటక అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) గోవిందరావు దంపతులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) మల్రెడ్డి దంపతులు, ఫైనాన్స్ జనరల్ మేనేజర్ ఋషిబాబు దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు. ఐలాండ్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో మాస్టర్ చెర్రీ డ్రమ్స్ వాయిద్యం, మహిళా కోలాటం, డప్పు బందం, కూచిపూడి నృత్యాలు అద్భుతంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలను పర్యాటక శాఖ స్పెషల్ ఆఫీసర్ -రెలీజియస్ టూరిజం శ్రీనివాస్, విజయవాడ డివిజనల్ మేనేజర్ శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ మూర్తి, జనరల్ మేనేజర్స్ హరనాథ్ (హోటల్స్), శ్రీనివాస్ (అడ్మిన్), జయదేవ్, నాగేశ్వరావు పాల్గొన్నారు.





భవానీ ఐలాండ్‌లో...



దుర్గగుడిలో...

పశువులకు హీట్ స్ట్రోక్... జాగ్రత్తలు

వావిలాల పశువైద్యాధికారి శ్వేత



ప్రజాశక్తి-తిరువూరు

ఎండాకాలంలో అధిక వేడికి పశువులు హీట్ స్ట్రోక్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తిరువూరు మండలం వావిలాల పశువైద్యశాల డాక్టర్ శ్వేత అన్నారు. వేసవిలో పశువులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. వేడి కారణంగా పొలాల్లో గడ్డి కూడా ఎండిపోతుందని, తాగునీరు కూడా దొరకదని, ఈ పరిస్థితిలో పశువులు మేతకు, నీటికి అల్లాడుతుంటాయని తెలిపారు. ఈ క్రమంలో ఎండవేడికి తట్టుకోలేక హీట్ స్ట్రోక్‌కు గురయ్యే అవకాశముందని చెప్పారు. జంతువులకు తీవ్రమైన జ్వరం ఉంటే అవి వేడి స్ట్రోక్‌కు గురైనట్లు అర్థం చేసుకోవాలన్నారు. దీంతో పాటు జంతువు నోరు నుంచి ద్రావం కారడం, మేత మేయకపోవడం, చురుకుగా ఉండకపోవడం, ఎక్కువ నీరు తాగకపోవడం, మూత్రవిసర్జన ఆగిపోవడం మొదలైన లక్షణాలు ఉంటాయన్నారు. రైతులు ఆరు చర్యలు తీసుకోవటం ద్వారా పశువులు ఎండదెబ్బకి గురికాకుండా కాపాడుకోవచ్చన్నారు. పశువులను గాలి, వెలుతురు ఉన్న ఇంట్లో లేదా చెట్ల కింద ఎండ తగలకుండా చూసుకోవాలని తెలిపారు. పాకలలో గోనె సంచులను నీటిలో ముంచి కట్టాలని, తరచుగా వాటిని నీటితో తడుపుతూ ఉండాలని చెప్పారు. ఫ్యాన్, కూలర్ ఉపయోగించాలన్నారు. వేడి కారణంగా జీవులకు నాలుగు, ఐదుసార్లు చల్లటి నీరు ఇవ్వాలని, రోజుకు రెండు సార్లు చల్లటి నీటితో స్నానం చేయించడం ద్వారా అవి వేడిగాలుల నుంచి ఉపశమనం పొందుతాయన్నారు. ఉదయం ఐదు నుండి తొమ్మిది గంటలోపు, సాయంత్రం నాలుగు నుండి ఆరు గంటల్లోపు మేత సమయాన్ని పాటించవచ్చాన్నారు.

మైలవరంలో ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి-మైలవరం: మైలవరంలో రోజురోజుకు ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయి. గతంలో బోస్ బొమ్మ సెంటర్ వద్ద కానిస్టేబుల్ ట్రాఫిక్‌ను నియంత్రించే వారు. ఇటీవల కాలంలో ఎవరూ లేకపోవడంతో ఆటోవాలాలు, తోపుడుబండ్లు రహదారులకు ఇరువైపులా చొచ్చుకు రావడంతో ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. తరచుగా ట్రాఫిక్ అంతరాయం కలగడంతో సమయానికి గమ్యానికి చేరుకోలేకపోతున్నామని వాహనదారులు వాపోతున్నారు. విజయవాడకు రాకపోకలు, మైలవరంలో జనాభా పెరగడంతో రహదారులపై రద్దీ గణనీయంగా పెరిగింది. పార్సిల్ లారీలు, ఆటోలు, తోపుడుబండ్లు రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలపడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. కొంతమంది దుకాణదారులు పార్కింగ్ స్థలాన్ని కూడా ఇతర వ్యాపారాలకు అద్దెలకు ఇవ్వడంతో తమ వాహనాలను పార్కింగ్ చేసే స్థలం లేకపోవడంతో వాహనదారులు ప్రధాన రహదారుల పైనే నిలిపి ఉంచుతున్నారు. దీంతో నూజివీడు రోడ్డు, విజయవాడ రోడ్డు, పోస్ట్ ఆఫీస్ రోడ్డు విపరీతంగా ట్రాఫిక్ నిలిచిపోతుంది. అధికారులు స్పందించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



మైలవరంలో నిలిచిన ట్రాఫిక్

హెచ్‌డిఎఫ్‌సి బ్రాంచి ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ రూరల్

ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించి వారు మన్నలను పొందాలని జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ అన్నారు.గొల్లపూడి ఆంధ్ర హాస్పిటల్ ఎదురుగా అధునీకరించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బ్రాంచ్ ను గురువారం జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 28 బ్రాంచ్‌ల ద్వారా ఖాతాదారులకు సేవలందిస్తుందన్నారు. గొల్లపూడి బ్రాంచ్ ద్వారా పరిసర ప్రాంత ఖాతాదారులకు మరింత చేరువగా బ్యాంకింగ్ లావాదేవీలు అందుబాటులోకి వస్తాయన్నారు. మరిన్ని మెరుగైన సేవలను ఖాతాదారులకు అందించి వారి మన్నల్ని పొందాలని జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలోబ్యాంక్ సర్కిల్ హెడ్ శంకర్ ముత్యం, క్లస్టర్ హెడ్ కాసుల సుధీర్, బ్రాంచ్ మేనేజర్ వరప్రసాద్, ఏరియా హెడ్ బెల్లంకొండ వినాయక్ పాల్గొన్నారు.





గాంధీ నాగరాజన్ నిరసన దీక్ష

ప్రజాశక్తి-వన్‌టౌన్: దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సమీపంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకొని గురువారం నిరసన దీక్ష చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆయన్ను సాయంత్రం ఆరు గంటల సమయంలో అరెస్టు చేసి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీక్ష ప్రారంభం సందర్భంగా గాంధీ నాగరాజన్ విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం విషయంలో బిజెపి వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యబద్ధంగా లేదన్నారు. ఇది కేవలం రాహుల్ గాంధీ విషయం కాదని, ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని చెప్పారు.

వేడినీళ్ల బకెట్లో పడిన చిన్నారి మృతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: వేడి నీళ్ల బకెట్‌లో పడిన చిన్నారి చికిత్స పొందుతూ మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లంబాడీపేటలోని మార్క్‌పేటలో ఆదిమల్ల ప్రణితి, ప్రేమ్‌కుమార్ నివాసం వుంటున్నారు. వీరికి ఆదిమల్ల ప్రక్య (8 నెలలు) కుమార్తె ఉంది. ప్రేమ్‌కుమార్ సెంట్రింగ్ పనికి ఈ నెల 27వ తేదీ ఉదయం వెళ్లాడు. చిన్నారికి స్నానం చేయించేందుకు ప్రణిత ప్లాస్టిక్ బకెట్‌లో నీరుపోసి ఎలక్ట్రికల్ వాటర్ హీటర్‌ను మంచం పక్కన పెట్టింది. మంచం మీద కూర్చున్న చిన్నారి ఆడుకుంటూ బకెట్‌లో తలకిందులుగా పడిపోయింది. చిన్నారి ఏడుపులు విన్న ప్రణిత వచ్చే సరికి పాపకు ముఖం, రెండు చేతులు, పొట్టభాగం, మెడ కింద, వీపు భాగం పూర్తిగా కాలిపోయింది. స్థానికుల సాయంతో పాపను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 29వ తేదీ సాయంత్రం మృతిచెందింది. ప్రణిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.